# పుస్తక సమీక్ష

## ఏఐ యుగంలో జర్నలిజం





ప్రపంచీకరణ యుగంలో భూగోళం ఓ కుగ్రామంగా మారిపో యింది. సాంకేతిక రంగ అభివృద్ధి, సమాచార విప్లవం ప్రసార మాధ్యమాలను పరుగెత్తిస్తున్నాయి. కొత్త కొత్త సాంకేతిక ఆవిష్కర ణలూ జరుగుతున్నాయి. వీటన్నిటి ప్రభావంతో జర్నలిజం అనేక పుంతలు తొక్కుతూనే ఉంది. వాటన్నిటినీ తొక్కుతూ జర్నలిస్టులు పరుగెత్తాలి. వార్తా సేకరణ, విశ్లేషణకు ఎన్నో అవకాశాలున్నాయి ఇప్పుడు. ప్రసారంలోనూ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ పెరిగాయి. వెబ్‌సైట్స్, సోషల్ మీడియా బ్రాడ్ కాస్ట్ చానెల్స్ ఎన్నో వచ్చిన తర్వాత వార్తా రచన వేగంతోపాటు వాటికి అనుగుణంగా రాయా ల్సిన, విశ్లేషించాల్సిన అవసరం వచ్చింది. ఇందుకు రాసే టూల్స్, టెలికాస్ట్ యాప్స్ వచ్చాయి. మంచితోపాటే చెడూ ఉంటున్నది. ఏది నిజమో, ఏది అబద్ధమో తెల్సుకోవడానికి ఫ్యాక్ట్ చెక్ యాప్స్‌ని వాడటం కూడా ఇప్పటి జర్నలిజంలో భాగమే. సమాచార విప్లవంలో ఎవరెన్ని సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకుంటే అన్ని అవకాశాలు. సుదీర్ఘమైన వార్తను సంక్షి ప్తంగా ఇస్తున్నట్టే విస్తృతమైన సమాచార విశేషాలను జర్నలిస్టుల కోసం 'ఆధునిక జర్నలి జం-కృత్రిమ మేధ' పుస్తకం అందిస్తున్నది. ఏఐ జనరేషన్ జర్నలిస్టులకు ఇది గొప్ప అవ కాశం. వృత్తిలో రాణించడానికే కాదు సంచలనాలు సృష్టించడానికీ ఇది మార్గదర్శి.

**ఆధునిక జర్నలిజం కృత్రిమ మేధ**

**రచయిత:** ముద్దం నరసింహ స్వామి
**ప్రచురణ:** డీఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్
**పేజీలు:** 141 **ధర:** రూ. 220
**ప్రతులకు :** 70134 14526

... నాగవర్ధన్ రాయల

## ప్రజాస్వామ్య నిఘంటువు




ప్రపంచంలో వివిధ దేశాల ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వ్యవస్థల్లో ప్రజాస్వామ్య విధానం గొప్ప వ్యవస్థ. ప్రజలు తమను పాలించడానికి, తమ బాగోగులు చూసుకోవడానికి తమ మధ్యనుంచి కొంతమందిని ఎన్నికల ద్వారా నిర్ణీత కాలానికి ఎన్ను కోవడమే ఈ వ్యవస్థ గొప్పతనం. మళ్లీ ఎన్నికల ద్వారా శాంతియు తంగా ప్రభుత్వ మార్పిడి జరిగిపోతుంది. ప్రజాస్వామ్యం నేప థ్యంలో... భాషకు, ప్రజాస్వామ్యానికి, మతానికీ ప్రజాస్వామ్యానికీ, న్యాయవ్యవస్థకు ప్రజాస్వామ్యానికి, సాయుధ విప్లవాలకు, ప్రజాస్వామ్యానికీ మానవవాదానికీ ఉన్న సంబం ధాల గురించి సమగ్రమైన వివరణలతో అనిసెట్టి శాయికుమార్ 'ప్రజాస్వామ్య ప్రస్థానం' పేరుతో వ్యాస సంకలనం వెలువరించారు. ఈ రచన కోసం శాయికుమార్.. గతాన్ని విశ్లే షించుకొని, గతం వల్ల ఏర్పడి ఉన్న వర్తమానాన్ని పరిశీలించుకుని మెరుగైన భవిష్యత్తు రూపురేఖలు నిర్దేశించుకునే విధానాన్ని అనుసరించారు. ఈ క్రమంలో ఆయన రాజ్యాంగ పరిధిలో పాలనలో, ప్రభుత్వ విధానాలలో, వ్యవస్థాగత సంస్కరణలకు సంబంధించి మార్పులు చేపట్టి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా వివిధ అంశాలను ఈ పుస్తకంలో పొందుపరచారు. ప్రపంచ ప్రజాస్వామ్యం మొదలుకుని భారతదేశం, తెలుగు రాష్ట్రాల పోక డల వరకు వివిధ కోణాలను ఇందులో ఆవిష్కరించారు. మొత్తం 13 అధ్యాయాల్లో సాగిన ఈ 'ప్రజాస్వామ్య ప్రస్థానం' ఒక రకంగా ప్రజాస్వామ్య నిఘంటువుగా భావించవచ్చు.

**ప్రజాస్వామ్య ప్రస్థానం**

**రచన:** అనిసెట్టి శాయికుమార్
**పేజీలు:** 176; **ధర:** రూ. 150
**ప్రచురణ:** స్వేచ్ఛాలోచన ప్రచురణ
**ప్రతులకు:** నవోదయ బుక్ హౌస్
ఫోన్: 94407 70531

## ఘనం.. పీవీ వనం



### ఫలరాజు

వేదకాలం నుంచి మామిడి పండ్లు ఉన్నట్టు వర్ణనలున్నాయి. ఉగాది నాడు పూజలో మామిడి కాయ, ఇతర పదార్థాలతో చేసిన ఉగాది పచ్చడిని దేవుడికి నైవేద్యంగా నివేదిస్తాం. మామిడికాయ ఆకారం కళాకారులకు ఎంతో ఇష్టం! దుస్తుల మీద, నగలలో, తివాచీలపై, దుప్పట్ల మీద మామిడి పిందె డిజైన్లు తీర్చి దిద్దుతున్నారు.

బంగినపల్లి, నీలం, మల్గోవ, కొసర్, రసాలు, అల్ఫాన్సో, సువర్ణ రేఖ మొద లైన మామిడి రకాలు మనదగ్గర విరివిగా పండుతున్నాయి. పుల్లని కాయలతో పచ్చళ్లు, ఆవకాయలు, వరుగులు, పులిహోర, సలాడ్ తయారు చేసుకోవచ్చు. వేసవిలో విరివిగా పండే మామిడి ఫలాల నుంచి వాణిజ్య సంస్థలు రసాలు తీసి, నిల్వ చేస్తున్నాయి. వీటిని వివిధ పేర్లతో ఏడాది పొడవునా అమ్ముతున్నాయి.

మామిడి పండులో విటమిన్-ఎ, విటమిన్-బి, విటమిన్-సి, చక్కెర, పీచు పదార్థాలు బాగా ఉంటాయి. పచ్చి కాయలను సైతం ముక్కలు కోసి ఉప్పు, కారం అద్దుకొని తినొచ్చు. వేసవిలో తాజా మామిడి పండుని పెరుగన్నంలో కలుపుకొని తింటే ఆ రుచే వేరు! మామిడి పండే కాదు, ఆకులు కూడా ఆరో గ్యాన్ని ప్రసాదించే ఔషధంగా పని చేస్తాయి. లేత ఆకులను నూరి పెరుగుతో తింటే అతిసారం తగ్గుతుంది. నిద్రలేమి గలవాళ్లు రాత్రి తియ్యని మామిడి పండు తింటే హాయిగా నిద్రపడుతుంది. కాల్చిన మామిడాకుల బూడిదకు కాలిన గాయాలను మాన్పే గుణముంది.

మామిడి పండులోని టెంకను విత్తనంగా నాటి గానీ, ఆరోగ్య వంతమైన చెట్టు కొమ్మ అంటుతో గాని కొత్త మొక్కను సిద్ధం చేసుకోవచ్చు. జూన్ నుంచి డిసెం బరు నెలల్లో ఈ మొక్కలను నాటుకోవచ్చు. 'ట్రీ టాపింగ్ గ్రాఫ్టింగ్' ద్వారా ఒకే మామిడి చెట్టుకు అనేక రకాల మామిడి పండ్లను కాయించవచ్చు. 3, 4 నెల లకు ఓసారి ఎండిన కొమ్మలను కొట్టివేసి కొంచెం కత్తిరింపులు చేస్తే కొత్త చిగు ళ్లతో చెట్టు కళకళలాడుతుంది. నవంబర్‌లో పశువుల ఎరువు వేసి, చీడ రాకుండా చూసుకుంటే జనవరి, వరకు పూతవచ్చి మార్చికి పిందెలు, కాయలై మే నాటికి పండ్లను ఇస్తుంది. ఇప్పుడు ఏడాది పొడవునా కాసే మామిడి రకాలున్నాయి. వాణిజ్యపరంగా వీటినే సాగు చేస్తున్నారు. ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

■ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు

(...13వ పేజీ తరువాయి)

**అది ఎవరు?**

### సమాధానం:

సృజన్ రెండ్రోజుల కిందట చనిపోయాడని డాక్టర్ చెప్పాడు. అదే సమ యంలో చైతన్య కూడా చనిపోయినట్టు పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్‌లో ఉంది. పిల్లలు రెండ్రోజుల కింద చనిపోవడంతోనే వాళ్ల బాడీలు దొరికిన ప్రదే శంలో దుర్వాసన వచ్చింది కూడా! అయితే, ఇందుకు విరుద్ధంగా తమ అబ్బాయి మధ్యాహ్నం నుంచి కనిపించట్లేదని హత్య జరిగిన మరుసటి రోజు సృజన్ పేరెంట్స్, అలాగే చైతన్య పేరెంట్స్ కంప్లయింట్ ఫైల్ చేశారు. ఇక్కడే మృతుల పేరెంట్స్‌పై రుద్రకు అనుమానం వచ్చింది. అయితే, ఎవరు ఎవరిని చంపారు అనే విషయాన్ని తెలుసుకోవాలనుకొనే లోపే చైతన్య, సృజన్ పేరెంట్స్ యాక్సిడెంట్‌లో చనిపోవడంతో కేసు మధ్యలోనే ఆగిపోయింది. అయితే, ఈ కేసును ఎలాగైనా సాల్వ్ చేస్తానని రుద్ర దృఢ నిశ్చయంతో మరింత లోతుల్లోకి వెళ్లాడు.